# వాకలగరువు–వంగలపూడి–అడ్డతీగెలు

కవికొండల వేంకటరావుగారు

మా మాతామహుణ్ణి మేము 'తాతయ్యా' అని పిల్చేవాళ్ళంకాము. 'ఆయా' అనేవాళ్ళం. బహుశః అది 'అయ్య'యొక్క రూపాంతరం అయివుంటుంది. మా మేనమామలు 'అయ్య' అనడానికి మారు 'ఆయా' అనడంవల్ల వారల ననుకరించి మేంకూడా 'ఆయా' అనేపిలవడం రివాజుఅయితే అయివుండవచ్చు. అంతకంటే మరో కారణం కనిపించదు. మేమంతా ఓయింట్లోనే కాపురం.—రాజ్మహేంద్రవరంలో కూరగాయలమార్కెట్టునుంచి గోదారికేసి దిగే వాలువీథి రాతిచప్టా కిందంచేతిమీది మొదటిసందులో ఎడంతట్టు మొట్టమొదటి మేడింట్లో వుండేవాళ్ళం. దాన్ని చగిడీసందంటారు. ఆయింటి వీథిగుమ్మం పశ్చిమానికి వుంది. సూర్యుడు పడమటి దిసకు దిరిగేటప్పటికి కాస్తోకూస్తో యెండ లోపలిసావిట్లోకి వీథితలుపు తీసివుంటే తప్పకుండా పడుతుంది. ఆవీథిగుమ్మంకు ఓరసిలుగా మాఆయా తన పట్టెమంచం జంబుఖానా అన్నీ ఉంచుకొని భోంచేసిన వెంటనే పగలు కాస్సేపు విశ్రమించుకోవడానికి వాటి నన్నిటినీ పాదుపుగా అమర్చుకొని ఓకునుకు కునికి మూడుకొట్టేసరికి లేచి, మంచంకింద దప్పటికప్పుడే వుంచుతేవచ్చే అపుకోరాదు మంచినీళ్లు గడగడాత్రాగేసేసి కబుర్లుచెబుతూవుండేవాడు–ఎవళ్ళున్నా పలకరిస్తే–లేకపోతే మాఅమ్మమ్మమీద కేకలుపెడుతూవుండేవాడు—కేకలుపెట్టకుండా వుంటాడని పలకరిస్తూనే వుండమనే దవర్నో యొకర్ని మాఅమ్మమ్మ—అలా పలకరించడంవంతు ఓపాద్దు నాకొ లిగింది.

"ఆయా" అన్నాను. "ఏంరాబూ! దగ్గరకు జేరుతున్నావు. ఏంకథ?" అన్నాడు. "ఏమీలేదు. పటికబెల్లంవుందా, అయిపోయిందా?" అన్నాను. "ఉండాలరా కాస్తముక్క; చూడు;అపక్క, పాట్లంలో" అన్నాడు. అదితీసి రెండుముక్కలు క్రిందకొట్టి ఒకటి ఆయనకిచ్చి యొకటి నేతీసికొని—టిపార్ట్లోకనక ఇద్దరొకరొకరి కాయున్న ఆరోగ్యం చెప్పుకుంటూవుంటాకే ఆలా పాయిలాబాయిలాగ్గా వయస్సుయొక్కహెచ్చు తగ్గులతో ప్రమేయంలేకుండా చేరిగ్గాకూర్చొని పటపటమనిపిస్తూ వున్నాము. "ఆయా! నీపళ్ళింకా గట్టిగానే వున్నాయి!" అన్నాను. "ఉండవురామరి? ఇప్పటి వాళ్ళకు మల్లే చిన్నప్పుడే పెళ్ళిళ్ళై అస్తమానం పెళ్ళాలదగ్గరే కాలం గడిపేవాళ్ళంరా మేము?" అన్నాడు.

అలా అంటూవుండేసమయంలో వీథిగుమ్మాన్నే లోపలికిపడ్డ యెండకడ్డను పడి ఓము తైదువయెవరో పెద్దశరీరచ్ఛాయ లోపల కాక్రమణ చేసేటట్టుగా వస్తువుల గలగలతో మెరిపిస్తూ లోపలకడుగు పెద్దప్రథ లాగుపెట్టింది. ఆముత్తైదువు చేతిలో చిన్నమూటుంది. పచ్చనిశరీరం. లావుపాటి ఎత్తరిమనిషి. పెద్దబుగ్గలు. పెద్దజబ్బలు— !—ఆమెను జూస్తూ నేను నిర్ఘాంతపోతూవుంటే తాతయ్య యెంతో పరాసికంగా "ఎక్కణ్ణుంచేవ్? వీరమ్మా! రాక?" అన్నాడు. "పుట్టింటికాణ్ణుంచే బావా!, అడ్డతీగల్నుంచి వంగలపూడొచ్చి, వంగలపూణ్ణుంచి యీలావొచ్చాను." అంది. "ఒక్కర్తవే వస్తా? మొండిపిల్లా! ఎంతసాహసం నీకు!" అన్నాడు. అని "వెళ్లు. లోపలికివెళ్ళు. మీఅక్కయ్య లోపలుంది. ఏమేవ్. వీరంబుల్లొచ్చింది." అన్నాడు.—నాకేమో నవ్వుగావుంది. గొప్పసమస్యగావుంది. నేనెప్పుడూ ఆవిణ్ణి చూడలేదు. అలాంటి మనిషినీ చూడలేదు. అంత వేళాకోళంగా మాతాతయ్య ఏఆడమనిషితోనూ ఆఖరుకు మాఅమ్మమ్మతోనైనా ఆడ్డం వినలేదు కనలేదు. ఇంకో టేమిటంటే, వంగలపూడి అనే పూరు నేటేవుంది. అది ఆపెద్ద కాదు—

బుల్లివీరం పుట్టిల్లని రట్టుచేసింది మాఆయమాట-అంటేనామటి—మాఆయకోపుట్టిల్లు అమ్మమ్మకోపుట్టిల్లు వుండాలా"అని అనిపించింది. అదివఱకును అమ్మమ్మది, మాది, మాఆయదీ అందఱిదీ పుట్టిల్లూ, అత్తిల్లూ రాజమహేంద్రవరమనే.—

"అయితే ఆయా! ఈవిడ పుట్టిల్లు వంగలపూడైతే అమ్మమ్మ పుట్టిల్లో?" అని అడిగేను.
"ఓరి నీచదువు తగలడ, ఆమాత్రం తెలీదురా? మీ అమ్మమ్మదీ వంగలపూడే. వాళ్ళిద్దఱిదీ ఓకోవే" అన్నాడు. "అయితే నీకూ ఓపుట్టిల్లుందా" అన్నాను. "ఆ! వాకలగరువు నా పుట్టిల్లు" అన్నాడు. ముసిలికనుబొమలు పైకెగరేసుకుంటూ-పాపమనిపించిందాంచేతో నాకు-ఊరుకున్నాను ఓనిమిషం. అప్పుడు మళ్ళీ మామూలుమనిషై "మగాడికి పుట్టిల్లేమిట్రా బాబూ?" అన్నాడు ఆయ. అంటే నేను కొంచెం దగ్గఱగా చేరి "అదికాదు. అదే—" అన్నాను—"అదేఅంటే పుట్టినూరు అనేనా" అన్నాడు. "పుట్టినూరు పెఱిగినూరు అదే" అన్నాను. "వాకలగరువురా" అన్నాడు. "ఏదైనా వాకలగరువేరా" అన్నాడు. అంటే నేనడిగాను "వాకలగరువంటే, అమలాపురం తాలూకాలోది అదేనా" అని. అవు నన్నాడు. "అయితే ఆయా నీదెక్కడో వాకలగరువైతే అమ్మమ్మదెక్కడో వంగలపూడైతే, అక్క-డమ్మమ్మను ఇక్కడితాతయ్యవి నీవు ఎలా వివాహమైనావు? నీకెల్లా తెలిసింది ఆయా! అక్కడమ్మమ్మ న్నట్టు ఆఅమ్మమ్మను నీవు పెళ్లాడాలన్నట్టు—ఎక్కడి వాకలగరువు ఎక్కడి వంగలపూడి!" అని కృచ్ఛించేను రిచ్చపోతూ—కించిత్తు కించిత్తు. నేనలా రిచ్చపోవడం సరైందే అంటారు పాఠకు లావూరు ఆవూరు ఎంతదూరాన్ని ఏలావున్నాయో తిలకిస్తే—వంగలపూడి సింగారం ఈగ్రామాదులు సీతానగరం రఘుదేవపురం ఆప్రాంతానివి, అంటే కీకారణ్యపు మధ్యం. ఒక్కొక్కఊరు. ఊరుకాదది. పల్లె—కోయవాళ్లుండే మాయకోన. అదంతా వెదురుబీడాలు, మఱ్ఱిచెట్లు, టేకిచెట్లు, మద్దిచెట్లు, చెట్లల్లోచెట్లు మొలిచి చెట్లను తీగెలుకాలించుకుని, కట్టుగుడిసెలకు వేఱేప్రహారీగోడ లక్కఱలేకుండా వేఱేకంచె లక్కఱకాకుండావుండే కొండపంచవన్నీని. రస్తాలేనివి. చిలుతపుళ్ళు, సివంగులు, పెద్దపుళ్ళు, అమాంతంగా, దారంట పోతూవుంటే మీదికుఱికి పీకలుకోటికి పాఱేసేస్తాయి. అవూళ్ళల్లో—ఇక వాకలగరువన్నట్టాయినా ఈమూల సప్తసాగరకేంద్ర కుండలంలో క్షుద్రగ్రామం. పిల్లకాలవంచే పోకతోటల్లో కొబ్బరిమావల్లోకప్పడి, ఇళ్ళమీద ఎండుమట్టల నిగారిస్తు నగానికినగం సూర్యచంద్రాదుల్ని చూపిస్తూవుండేకుప్పం. పడవలు వెళ్ళవు; బళ్ళు వెళ్ళవు. రైలుమాట మోటార్లమాట ఎత్తనెందుకు? అటువంటిది వాకలగరువు.

వాకలగరువు స్వస్థానమైన మాతాతయ్య వంగలపూడి పుట్టిల్లుగా వుండియుండిన మా అమ్మమ్మ నుద్వాహమైనాడూ అంటే ఆశ్చర్యం కదూ.

"ఎల్లా చూచేవు ఆయా! అంతదూరాన్ని వుండియున్న అమ్మమ్మమీద ఎలా నీకు మాపుఅనింది?" అని గంభీరసమస్యల్లే తెలిసికొందామని నిక్కచ్చిగా నిలదీసిఅడిగివట్టడిగేను. ఆపాళంగా నాకేసి చూచి నాడు ఆయ. చూచి అన్నాడు "వాకలగరువు తోట్లో అన్నిటికంటే ఎత్తయిన పోకచెట్టు వొకటుంది. అదెక్కి చూస్తే వంగలపూడిలో మీ అమ్మమ్మ కాదు కదా దుమ్మగూడెం అవతల శబరమ్మకూడా కనిపించేద న్నాడు. "అలాగ్గా ఓనా నాపోకచెట్టెక్కి మాస్తూవుంటే మీ అమ్మమ్మని పెళ్ళాడే యూహ నాకు తట్టింది" అన్నాడు. ... అప్పటికి లోపల్నుంచి మీరమ్మమ్మమ్మ తన అక్కయ్యను చూడు కొని యీవలకు వస్తూ "ఏం మనవడా! మఱిచిపోయావు? అమ్మమ్మని" అంది. నాకు [illegible] చూచి నట్టే జ్ఞాపకం లేను. మాతామహు డన్నాడు. "వీడు నామాట నమ్మటం లేదే వీరమ్మా! ఈ మనవు డదు

గుతాడు.—వాకలగరువులో వున్న నేను వంగలపూడిలో వున్న మీఅక్కయ్య నెలా చూచి ఎలా వివాహమైనానో అని—ఇప్పుడు నా తొంభైదో యేట దాని ఏభైఆరో ఏట—ఏం చెప్తావు దానికి నువ్వు సమాధానం?" అనిఅడిగేడు. వీరమ్మన్న ఆవిడ దభాలున చకికిలపడి "బావా! మీవూళ్లో పొడుగు పోక చెట్టెక్కి చూస్తే వంగలపూడి కాదు కంచా, పర్ణశాలగూడా కనిపిస్తుంది" అంది. తాతయ్య వెంటనే "ఓసి నీ పిగ్గ సిమడ. నాకు తట్టిన ఊహే నీకు తట్టింది. అయితే మీవూళ్లో వెదురుపొదల్లోంచి తొంగిచూచి అడ్డతీగల్లోని సూతమ్మడాపిస్తే నే పెళ్ళాడావా? వాణ్ణి? వాకలగరువులో పోకచెట్టెక్కి మీఅక్కను నే చూచి పెళ్ళాడ్డానికి?" అన్నాడు. "అయితే నీ వింటాకా నన్నదలబ్ధమున్న మాటే ఆయా?" అన్నాను. "ఉండరా ఇదేమంటుందో నేనడిగిందానికి విందాం." అన్నాడు. ఏమంటుందా! "బావా మరి నీపెళ్ళికి నేనసలే పుట్టలేదు కదా ఏం చెప్తావు అంటే ఏం చెప్పేది? ఏదో చెప్పాను" అంది. అంటే తాతయ్య "నా పెళ్ళినాటికి నీవు పుట్టకపోయినా నాయూహా నీయూహా మాత్రం తూచినట్టుగా ఒక్కటైందే వీరమ్మా" అన్నాడు. ఆ ప్రశంసకు ఆవిడ కొంచె ముబ్బినట్టయింది. అస లావిడ ఎత్తిరి పెద్ద బొద్దయిన పచ్చని మనిషి. అని ఆదినే వ్రాసేను. "మాతాతయ్య పెళ్ళినాటికి పుట్టక పోవడ మేమిటి? తనకు తొంభైయోయేట దానికి యాభైయారోయేటా అంటే పెళ్ళినాటికి మాఅమ్మకు మూడో ఏడో నాలుగో యేడో అయియుండాలి" అని లెక్కించడములోపడి మళ్ళీ గిరుక్కున ఊహాప్రపంచంలోకి వుఱికి—"ఇంతంత మనుష్యులు, ఈఆజానుబాహులు, ఈ లావుపాటి కొత్తగా వచ్చిన వీరమ్మ వీళ్లంతా మొదట్నుంచి పుట్టియుండాలి. యీ మధ్యకాలంలో పుట్టి పెళ్లి కావడం ఏమిటి?" అని అదో మాలోకంలో పడ్డాను.

అసరసంజసుడుంపు సుడుచుకుంటూ పాము చెవుల్లాగ చెవు లేనుకొని మాఅమ్మమ్మ అంటె మా తాతయ్య పెళ్ళాం మామాతామహి ఆవిడ "ఏమిట్రా! వింత! వంగలపూడి గోదావరి కగువుగా వుంది. వాకలగరువు దిగువగా వుంది. నన్ను మా తండ్రి ఆగోదావరిలో పారేస్తే ఆ వాకలగరువున తేలి మీ తాతయ్య చేతుల్లో పడ్డాను. అక్కణ్ణుంచి ఇద్దఱం ఎగువకు ఈదుకుంటూ ఈ రాజమహేంద్రవరపట్నాన్ని ఎద్దిరాళ్ల దిబ్బ దగ్గఱగ గట్టెక్కాం. ఇదంతా ఓ ప్రవాహం" అంటూ లేవండి మంచ మెత్తండి. లే చెల్లీ! లే! దీపాలు వెలిగించు కాస్తంత" అంటూ అందఱ్నీ లేవదీసింది.

ఆహా ఇదో కొత్త సిద్ధాంతం అనుకున్నాను. "తాతయ్య పోక చెట్టెక్కి అవ్వను చూచానంటే అవ్వ గోదావరిలో కొట్టుకుపోయి తాతయ్య చేతిలో పడ్డాను అంది"—అనుకున్నాను. వీరమ్మమ్మమ్మ లోపల దీపాలెడుతూ "అవతల చీకటి చీకట్లాగే వుంది నేనింట్లో దీపా లెన్ని పెట్టినా కానీ—మన సిద్ధాంతాలు మనవి! జరిగే కల్యాణములు జఱక్క మానవు-" అంది. "ఎక్కడ వాకలగరువు, ఎక్కడ వంగలపూడి, ఎక్కడడ్డతీగల!—" అంది. "అతీగలన్నీ తప్పించుకొని నువ్విప్పుడీ పూటిక్కడికి రావడం?" అన్నాడు తాతయ్య తన ముఱదల్ని చూచి—

ప్రపంచంలో ఆశ్చర్యం కలగచేయకుండా వుండే దొకటీ లేదనుకున్నాను. నేను తిరిగి అముగ్గురుని కృతయుగపుమనుష్యుల్లాంటి అముగ్గుర్ని అంటే మాతాతయ్యను మాఅమ్మమ్మను, ఆకొత్తగా వచ్చిన అమ్మమ్మ చెల్లెల్ని చూస్తూ— అనాదికాలంనుంచి వాళ్లుండి వుండాలి. వీళ్లొకప్పుడు పుట్టడ మేమిటి, వీళ్ళొకళ్ళొకళ్ళని జూచుకు పెళ్లి కావడం ఏమిటి? టస్! నేను నమ్మను" అనుకున్నాను. నిశ్చయం[illegible]కున్నాను. ముమ్మాటికి అనుకున్నాను.